ఈనాడు చిత్తూరు
సోమవారం 2 ఏప్రిల్ 2018 20 పేజీలు

జిల్లా అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

- హైకోర్టు మాజీ న్యాయమూర్తి డి.సుబ్రహ్మణ్యం
- నగరంలో ఘనంగా అగ్రశ్రీ 108వ జిల్లా అవతరణ దినోత్సవ పురస్కారాలు

తిరుపతి(ఎస్‌జీవికాలనీ), మ్యూస్‌టుడే: జిల్లా అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయ మూర్తి డి.సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. ఆది వారం సాయంత్రం స్థానిక ప్రైవేటు హోట ల్‌లో భారత గ్రామీణ అధ్యయనం, పరిశోధన అకాడమి (అగ్రశ్రీ) ఆధ్వర్యంలో 108వ చిత్తూరు జిల్లా అవతరణ దినోత్సవాన్ని పుర స్కరించుకుని చిత్తూరు జిల్లా శతాబ్ది విశిష్ట రత్న, శిరోమణి పురస్కారాల ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా హాజరైన న్యాయమూర్తి మాట్లాడుతూ. . చిత్తూరు జిల్లా నుంచి ముఖ్యమంత్రులు.. దేశంలోనే అత్యున్నత స్థాయి అధికారులుగా ఎంతోమంది పనిచేసినా జిల్లా మాత్రం ఇప్ప టికీ వెనకబడే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం పారిశ్రా మికంగా జిల్లాను అభివృద్ధి పర్చడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తోంద న్నారు. భవిష్యత్ తరాలు జిల్లా అభివృద్ధి కృషిచేయాలని పిలుపు నిచ్చారు. ఎస్వీయూ వీసీ ఆచార్య ఎ.దామోదరం మాట్లాడుతూ.. జిల్లాలో తిరుపతి విద్యా కేంద్రంగా విరాజిల్లుతోందని అందులో ఎస్వీయూ మంచి గుర్తింపును సాధిస్తోంద న్నారు. గతంలో ఎస్వీయూ అభివృద్ధిలో నెలకొన్న స్తబ్ధత తొలగి ప్రస్తుతం అభివృద్ధి పైపు పయనిస్తోందన్నారు. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ నూతనంగా చేపట్టే ప్రాజెక్ట్‌లో దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక యూనివర్సిటీలను ఎంపిక చేస్తోందన్నారు. అందులో ఎస్వీయూ ఎంపికైతే దాదాపు వెయ్యికోట్లు నిధులు మంజూరవుతాయని.. యూనివర్సిటీ ఊహించని రీతిన అభివృద్ధిని సాధిస్తుందన్నారు.

పురస్కారాలు అందజేత

జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ఎస్వీయూ వీసీ ఆచార్య ఎ. దామోదరానికి జిల్లా శతాబ్ది విద్యాశిరోమణి పురస్కారాన్ని, న్యాయశిరోమణి పురస్కా రాన్ని ఆంధ్రప్రదేశ్ సమాచారహక్కు చట్టం మాజీ కమిషనరు డాక్టర్ ఇంతియాజ్ అహ్మ ద్‌కు, శతాబ్ది క్రీడా శిరోమణి పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాసాధికారా. సంస్థ మాజీ అధ్యక్షులు పి.ఆర్.మోహన్, వైద్యశిరో మణి పురస్కారాన్ని స్విమ్స్ అత్యవసర విభాగం వైద్యాధికారి డాక్టర్ పి.శివశంకర్‌కు ఆందజేశారు.శతాబ్ది మహిళా శిరోమణి పుర స్కారాన్ని పలమనేరుకు చెందిన మహిళా పారిశ్రామికవేత్త వి.రత్నారెడ్డికి, శతాబ్ది యువ శిరోమణి పురస్కారాన్ని మదనపల్లి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ సంస్థ మిట్స్ అగ్నికణములు-టెక్ క్లబ్ సభ్యులకు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా అందజే శారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి కేంద్రం, విశ్రాంత సంచాలకులు ఎ.మల్లేశ్వర రావు, అగ్రశ్రీ వ్యవస్థాపకులు డాక్టర్ డి. సుందర్‌రామ్, నగర ప్రముఖులు హాజర య్యారు.

మాజీ న్యాయమూర్తి డి.సుబ్రమణ్యం చేతుల మీదుగా జిల్లా శతాబ్ది వైద్యశిరోమణి అవార్డును అందుకుంటున్న స్విమ్స్ సీఎంవో డాక్టర్ శివశంకర్. చిత్రంలో అగ్రశ్రీ వ్యవస్థాపకులు డాక్టర్ డి.సుందర్‌రామ్

మాజీ న్యాయమూర్తి డి.సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా జిల్లా శతాబ్ది విద్యా శిరోమణి అవార్డును అందుకుంటున్న ఎస్వీయూ వీసీ దామోదరం